అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 05 ఏప్రిల్ 2025 పేజీలు : 04

మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యం

- రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్
- గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- రాష్ట్రంలో ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో అనంతపురంలో తొలి వర్క్ షాప్

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, తదితరులు

మాట్లాడుతున్న రాష్ట్ర సెర్ప్ సిఇఓ కరుణవాటిక (ఐఎఎస్)

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యమని రాష్ట్ర సెర్ప్ సిఇఓ కరుణవాకటి (ఐఏఎస్) పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హోటల్‌లో విలువ ఆధారిత మార్కెటింగ్ (వాల్యూ చేంజ్ డెవలప్మెంట్ అండ్ మార్కెటింగ్ ఇంటర్వెన్షన్)పై రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి రాష్ట్ర సెర్ప్ సిఇఓ కరుణవాకటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెర్ప్ సిఇఓ కరుణవాకటి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఫ్లిప్‌కార్ట్, సెర్ప్ ఆధ్వర్యంలో ఎంఒయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు ఫ్లిప్‌కార్ట్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కందులు, వేరుశనగ, బియ్యం, చిరుధాన్యాలు, తదితర పంటలలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పిడిలు, డిపిఎంలు, అత్యంత ప్రముఖ పాత్ర పోషించాలన్నారు.మార్కెట్‌తో అనుసంధానించబడిన ఉత్పత్తిదారుల సమూహాలను స్థాపించడానికి అట్టడుగు వ్యవసాయ వర్గాల నుండి గ్రామీణ మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ఫ్లిప్‌కార్ట్ కృషి చేస్తోందన్నారు. వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ (వేరుశెనగ, బెంగాల్ గ్రాము, మొక్కజొన్న, మినుములు) మార్కెటింగ్ ఇంటర్వెన్షన్‌పై ఫ్లిప్‌కార్ట్ (ఎంఒయు భాగస్వామి) సహకారంతో శుక్రవారం పైలట్ ప్రాతిపదికన అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించబడుతోందన్నారు. దీనిని రైతులంతా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కేంద్రంగా నిర్వహించిన ఈ వర్క్ షాప్‌లో ఆయా జిల్లాలకు చెందిన పిడిలు, డిపిఎంలు, ఏపీఎం ఎఫ్పిఓలు, ఎఫ్పిఓ బోర్డు డైరెక్టర్స్, ఏపీఎంలు ఎంఎస్‌లు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఫ్లిప్‌కార్ట్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) ఆధ్వర్యంలో ఎంఒయు కుదుర్చుకున్నారన్నారు. అందులో భాగంగా ఐదు జిల్లాలకు సంబంధించి తొలి వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా లాంటి గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దళారుల ఇబ్బందులు లేకుండా ప్రతి కెజికి ఎక్కువ ధరను తీసుకొచ్చేలా మంచి ఆలోచనను రాష్ట్ర ముఖ్యమంత్రి చేశారని, తద్వారా జిల్లా కేంద్రంలో ఈ వర్క్‌షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీనిని విజయవంతం చేస్తూ ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు. భారతదేశంలో ఫ్లిప్ కార్ట్ సంస్థ రెండు రాష్ట్రాలతో ఎంఒయులు కుదుర్చుకోవడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత తొలి వర్క్‌షాప్‌ను జిల్లాలో నిర్వహించడం శుభసూచకం అన్నారు. జిల్లా యంత్రాంగం నుంచి ఫ్లిప్‌కార్ట్ వారికి సంపూర్ణ సహకారం అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. మైక్రో ఇరిగేషన్, ఉద్యాన రంగంలో అనంతపురం జిల్లా రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉందన్నారు. ఫ్లిప్ కార్ట్ లాంటి సంస్థ రైతుల ఉత్పత్తులను కొనాలంటే పంట నాణ్యత చాలా ముఖ్యమన్నారు. ఈ అంశంలో రైతులకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయి సహకారం అందించాలని, రైతులకు తగు సూచనలు, సలహాలు అందజేయాలని సూచించారు. ఈ వర్క్‌షాప్ యొక్క లక్ష్యాలకు సంబంధించి వ్యవసాయ ఆధారిత సరుకుల కోసం వాల్యూ చైన్ డెవలప్‌మెంట్‌పై కీలకమైన సెర్ప్ జిల్లా స్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం, ఫ్లిప్‌కార్ట్ ద్వారా మార్కెటింగ్ వ్యూహాలను ప్లాన్ చేయడం మరియు అమలు చేయడంపై సాంకేతిక మార్గదర్శకత్వం అందించడం, సామూహిక మార్కెటింగ్, స్థిరమైన జీవనోపాధి అభివృద్ధిలో ఉత్తమ పద్ధతులపై జ్ఞానభాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ వర్క్‌షాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమాలపై సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ కార్పొరేట్ వ్యవహారాలు అసోసియేట్ డైరెక్టర్ గిరీష్‌నాయర్ మాట్లాడుతూ.. దేశంలో ఫ్లిప్కార్ట్ సంస్థ రూ.20 కోట్ల విలువ చేసే ఉత్పత్తులను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.6 కోట్ల విలువైన ఉత్పత్తులను ఎఫ్పిఓల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తమకు నాణ్యత చాలా ముఖ్యమని, ఎఫ్ఎస్ఎస్ఐ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉత్పత్తులు ఉండాలన్నారు. మిల్లెట్స్, తదితర పంటలు తమ నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఎఫ్పిఓల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఫ్లిప్‌కార్ట్ కిరాణా సోర్సింగ్ అసోసియేట్ డైరెక్టర్ ఉదయ్ రాయపరెడ్డి, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ ప్రభుత్వ, కార్పొరేట్ వ్యవహారాలు సీనియర్ మేనేజర్ డాక్టర్ డిపు థామస్‌జాయ్ ఫ్లిప్‌కార్ట్ సంస్థ రైతుల నుంచి పంటలు ఎలా కొనుగోలు చేస్తారు, గ్రేడింగ్, నాణ్యత, తదితర అంశాల గురించి వివరించారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎఫ్పిఓలు రైతులు పండించిన ధాన్యాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి బి.ఈశ్వరయ్య, ఇతర జిల్లాల డీఆర్డీఏ పిడిలు నరసయ్య, ఆనంద్‌నాయక్, శ్రీధర్‌రెడ్డి, రమణారెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రాసరి మేనేజర్ గిరిబాబు, సెర్ప్ అదనపు డైరెక్టర్ సరళ, సెర్ప్ అదనపు డైరెక్టర్ మహిత, డీఆర్డీఏ వెలుగు డిపిఎం బి.గంగాధర్, జిల్లా సమాఖ్య సెక్రెటరీ, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

పరిటాల సునీతవి ఊసరవెల్లి రాజకీయాలు

- ఏ ప్రభుత్వం ఉన్నా పనులు చేసుకుంటుంది
- పరిటాల రవీంద్ర హత్యలో జగన్‌కు సంబంధం లేదని సిబిఐయే తేల్చింది
- హంద్రీనీవా లైనింగ్‌లో పర్సెంటీజీలు ముట్టాయి
- టమాటా మండిలో డబ్బులు వసూలు చేస్తోంది
- దౌర్జన్యాలు చేస్తే.. మా ప్రభుత్వం వడ్డీతో సహా వసూలు చేస్తాం
- వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజం

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మాజీ మంత్రి, రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత సూసరవెల్లిగా రాజకీయాలు చేస్తోందని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పనులు చేసుకుంటోందని, ఈ ప్రభుత్వంలో దౌర్జన్యాలు కొనసాగిస్తే మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా లెక్కలు వేసి చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులపై ఎమ్మెల్యే పరిటాల సునీత చేసిన తీవ్ర ఆరోపణలపై స్పందిస్తూ వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఒక వీడియోను శుక్రవారం మీడియాకు విడుదల చేశారు. ఆ విడియోద్వారా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడిన మాటలు ఇలా ఉన్నాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత మేకవన్నె పులిలా వ్యవహరిస్తోందని, ఊసరవెల్లిగా రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో టిడిపి అధికారంలోకి వస్తే నా భర్తను హత్య చేశారు, నాకు మంత్రి పదవి ఇవ్వండని అడుగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వాలు ఉన్నప్పుడు కూడా పరిటాల సునీత ఆర్థికంగా పనులు చేసుకుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా లబ్ది పొందిందన్నారు. వైసిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటి చుట్టూ వేల కోట్ల గ్రానైట్ తవ్వకాలు జరిగిన విషయంపై ఎంక్వైరీలు వేస్తే చర్యలు లేవన్నారు. క్రషర్స్ నుంచి కర్ణాటకకు తోలి అమ్ముకున్నారని గ్రానైట్‌లో కొత్త లీజులు తెచ్చుకున్నారని మాజీ ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే పరిటాల సునీతపై ఆరోపణలు గుప్పించారు. అనంతపురంలో 100 కోట్ల రూపాయల మల్టీ ప్లెక్స్ కాంప్లెక్స్‌ను నిర్మించుకుందని, తన సొంత భూములకు ఏపిఐఐసి ద్వారా రోడ్లు వేయించుకుందని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకుందని ఆయన ఆరోపించారు. దివంగత నేత పరిటాల రవి ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం కూనీ అయిందనిఎంతో మంది చనిపోయారని, వేల సంఖ్యలో ఊర్లు వదిలారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పరిటాల కుటుంబాన్ని కట్టడి చేసేందుకు మేము రాజకీయాల్లోకి వచ్చామని ఆయన వెల్లడించారు. మేము రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఉచితంగా రైతులకు బోర్లు వేయడం, గొర్లపెంపకం లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని వెల్లడించారు. అందుకే రాప్తాడు నియోజకవర్గంలో మా కుటుంబాన్ని దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మమ్మల్ని ఎంతో ఆదరించి ప్రోత్సహిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఏప్రిల్ 8వ తేదిన మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి వస్తున్నారని హత్యకు గురైన వైసిపి కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారని, లింగమయ్య కుటుంబం చెప్పే వాస్తవ పరిస్థితులను ఆలకిస్తారని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఇంకా దౌర్జన్యాలు మీరు కొనసాగించవచ్చని మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి ఆ దుర్మార్గాలు, దౌర్జన్యాలు లెక్కలు వేసి వడ్డీతో సహా చట్టబద్ధంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రామగిరి ఎంపిపి ఎన్నికల సందర్భంగా వైసిపి కార్యకర్త లింగమయ్యను హత్య చేసింది, మీ తమ్ముళ్లు, బంధువుల ప్రమేయం ఉందని ఆ ప్రాంత వాసులందరికీ తెలుసని, మీ మాటలు నమ్మరని ఆయన ఎమ్మెల్యే పరిటాల సునీతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నీ భర్త పరిటాల రవీంద్ర ఎన్నో హత్యలు చేయించారని, ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. పరిటాల రవీంద్ర హత్యకు గురైనప్పుడు వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై ఆరోపణలు వస్తే అప్పటి సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సొంత కుమారుడే అని చూడకుండా సిబిఐ విచారణకు ఆదేశించారని, ఆ విచారణలో జగన్‌కు సంబంధం లేదని సిబిఐ నిర్ధారించిన తర్వాత కేసు విచారణ జరిగి దోషులకు శిక్ష పడిందని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజల ముందు దోషిగా నిలబడిన ప్రతి సారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడం, లేదా జగన్‌పై నేరాలు ఆరోపించడం జరుగుతోందని ఆయన ఆరోపించారు. మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి నా భర్తను చంపాడని గతంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడిందని, జెసి కుటుంబాన్ని టీడిపిలోకి రాకుండా అడ్డుకున్నారని ఆయన వెల్లడించారు. ఇప్పుడు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కుమారుడు, పరిటాల సునీత కుమారుడు కనపడితే కౌగిలించుకుంటున్నారని చెబుతూ దీనిని బట్టి ప్రజలను పిచ్చోళ్లను చేస్తున్నారని ఆయన వెల్లడించారు. దివంగత నేత మాజీ జడ్పి చైర్మన్ చమన్‌సాబ్‌ను వారి డ్రైవర్‌ను పరిటాల కుటుంబమే హత్య చేయించిదని ఆయన ఆరోపించింది. పరిటాల కుటుంబం వందల కోట్లు సంపాదించడం మినహా నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు.

అనంతపురం కోర్టుకు బోరుగడ్డ అనిల్‌ను హాజరు పరిచిన పోలీసులు

- పదో తేదీ వరకు రిమాండ్ విధింపు
- రాజమండ్రి జైలుకు తరలింపు
- ఫేక్ ఫోన్ కాల్స్ చేసినందుకు మూల్యం చెల్లించుకుంటున్న అనిల్

బోరుగడ్డ అనిల్ ను అనంతపురం కోర్టుకు తీసుకొచ్చిన పోలీసులు

అనంతపురం, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త బ్యూరో)

ఫేక్ ఫోన్ కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపణపై అనంతపురం పోలీసులు వైసీపీ నాయకుడు బోరుగడ్డ అనిల్ ను శుక్రవారం అనంతపురం కోర్టుకు హాజరు పరిచారు. కోర్టు లో విచారణ ముగిసిన తర్వాత పదో తేదీ వరకు రిమాండ్ రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పడంతో బోరుగడ్డ అనిల్ ను రాజమండ్రి జైలుకు తరలించారు.. వివరాల్లోకెళ్తే... అధికారం ఉన్నప్పుడు ఇష్టమొచ్చినట్టుగా చెలరేగిపోయిన వైసీపీ నేత బోరుగడ్డ అనిల్ కు పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. ఓ కేసు విషయంలో ఇవాళ తెల్లవారుజామున 3గంటలకు రాజమండ్రి నుంచి అనంతపురం కోర్టుకు పోలీసులు తీసుకొచ్చి కోర్టు ఎదుట హాజరు పరచగా.. ఈ 10న మొబైల్ కోర్టుకు హాజరు కావాలని సూచించింది. అనంతపురం నగరంలోని రామచంద్రనగర్‌లో ఉన్న చర్చికి సంబంధించి హుండీ లెక్కింపు, ఇతర ఆస్తుల విషయంలో చర్చి సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయారు. అదే సమయంలో బందోబస్తుకు వెళ్లిన అప్పటి త్రీటౌన్ సిఐ మురళీకృష్ణ ను తాను ఐఏఎస్ ఆఫీసర్ ని అంటూ బోరుగడ్డ అనిల్ ఫోన్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వ ఫైనాన్స్ అడ్వైజర్, ఐఏఎస్ రాజశేఖర్ పేర్లతో సీఐకి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఒక వర్గానికి సపోర్ట్ చేస్తూ బందోబస్తు చేయాలని బోరుగడ్డ అని సిఐను దూషిస్తూ బెదిరించాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కోర్టుకు హాజరు కాకపోవడంతో.. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. దీంతో రాజమండ్రి నుంచి బోరుగడ్డను తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచగా.. ఈనెల 10వ తేదీన మొబైల్ కోర్టు హాజరు కావాలని ఆదేశించినట్టు బోరుగడ్డ అనిల్ కి సంబందించిన లాయర్ నారాయణరెడ్డి విలేకరులకు తెలిపారు.

ముస్లిం హక్కుల పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారు

- మీ కుటుంబ సభ్యుల బాగోగులపై చిత్తశుద్ధి ఉందా జగన్
- సొంత బాబాయి హత్యకేసు మాఫీ చేయడానికి ఎత్తులు.. జిమ్మిక్కులు వేయడం జగన్‌కే చెల్లింది
- ఉద్వేశాలు రెచ్చిగొట్టి.. రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టడానికే జగన్ రామగిరి పర్యటన
- మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన కందికుంట

కదిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీ వర్గాల పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.

స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి మరింత ఊతం ఇచ్చేందుకు వక్ఫ్ బోర్డు బిల్లును ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మైనార్టీల సాంప్రదాయాలను, ఆచారాలను గౌరవించి వారి మనోభావాలకు ఏ మాత్రం భంగం కలగకుండా టిడిపి అధినేత వాటిని మరింత అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నారన్నారు. ఇక అసలు విషయానికొస్తే వివేకా హత్య కేసులో ఇప్పటికే సాక్షులను ఒక్కొక్కరిగా గళ్లంతు చేసి సొంత చెల్లెలు సునీతకు తీవ్ర ద్రోహం చేసిన ఘనత జనగ్కే దక్కిందన్నారు. వివేకా హత్యకేసును తారుమారు చేసి సాక్షులను మట్టుబెట్టి, నీ నేర చరిత్రకు నిదర్శనంగా నిలిచిన ఘనత నీకే దక్కిందన్నారు. అలాగే మరోవైపు మరో చెల్లెలు కూడా అవినీతి కుంభకోణాలను కూడా ఒక్కొక్కటిగా వెలికి తీసి గుట్టు రట్టు చేస్తున్నా జగన్‌కు మతిభ్రమించిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో చేసిన రాక్షస పాలనకు నిదర్శనగానే రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పి మిమ్మల్ని గద్దెదించారన్న సంగతి మరిచావా జగన్ అని ఆయన ఎద్దేవా చేశారు. వివేకా హత్య కేసును గుండెపోటుగా చిత్రీకరించి బాబాయి కుటుంబానికి తీరని ద్రోహం చేస్తున్నా జగన్ అనుచర వర్గాన్ని వెనకేసుకుంటూ పోతున్నాడే తప్పా ఆమెకు ఏ మాత్రం న్యాయం చేయకుండా ఆమె గొంతు నొక్కే ప్రయత్నం చేసి ఆమెకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. అంతేకాక ఆమె రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలకు బాహాటంగా లేఖలు రాసి వివేకా హత్యకేసులో ఏం జరిగిందో స్పష్టంగా లిఖిత పూర్వకంగా చెబుతున్నప్పటికీ ఆమె గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నాడే తప్పా కుటుంబ సభ్యుల పట్ల ఏ మాత్రం చిత్త శుద్ధి లేకుండా వ్యవహరిస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రస్తుతం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి వైసిపి నేత జగన్ వర్గ రాజకీయాలు, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించి మరింత విద్వేశాలు రెచ్చగొట్టేందుకు ఈనెల 8న పర్యటనకు వస్తున్నారే తప్పా ప్రజల బాగోగులు, రైతులు, మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని కందికుంట ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఫ్యాక్షన్ హత్యలు కానీ, రాజకీయ కక్షసాధింపు చర్యలకు ఏ మాత్రం తావు లేకుండా జనరంజక పాలన అందిస్తున్నా.. జగన్‌కు ఏ మాత్రం బుద్ధి రావడం లేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం గాండ్లపెంట ఎంపిపి విషయంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందువల్ల ఎంపిటిసిలు అందరూ ఏకమై కొత్త ఎంపిపిని ఎన్నుకోవడానికి సిద్ధమయ్యారన్నారు. ఇందులో రాజకీయాలకు, గ్రూపు తగాదాలకు ఏ మాత్రం తావు లేదన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అందరిని కలుపుకుని తీసుకుపోతామని కందికుంట హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు గంగయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

ఇదే స్ఫూర్తితో కలిసికట్టుగా పనిచేద్దాం

- అందరి సమిష్టి కృషితోనే రెవెన్యూ వసూళ్లు లక్ష్యం సాధించాము
- రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ శేషాద్రి
- బాగా పనిచేసిన ఉద్యోగులకు బహుమతులు అందజేత

మాట్లాడుతున్న జేసీ శేషాద్రి

జేసీకి అభినందనలు తెలియజేస్తున్న డీసీ, సీటీవోలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అందరి సమిష్టి కృషితోనే 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్లు లక్ష్యం సాధించామని, జిల్లాకు రాష్ట్రంలో మొదటి స్థానం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితోనే కలిసి కట్టుగా పనిచేద్దామని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అనంతపురం డివిజన్ జాయింట్ కమిషనర్ శేషాద్రి కోరారు. శుక్రవారం నగరంలోని జాయింట్ కమిషనర్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్లు లక్ష్యం సాధించిన సందర్భంగా జాయింట్ కమిషనర్ డివిజన్ పరిధిలోని అధికారులు, ఉద్యోగులుతో సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ రెవెన్యూ వసూళ్లు రూ.369 కోట్లు లక్ష్యం ఇవ్వడంతో రూ.381.18 కోట్లు వసూళ్లు అయ్యిందన్నారు. అలాగే ప్రొఫెషనల్ ట్యాక్స్ వసూళ్లు రూ.21.25 కోట్లు లక్ష్యం ఇవ్వడంతో రూ.12.18 కోట్లు వసూళ్లు అయ్యిందన్నారు. జీఎస్టీ రెవెన్యూ వసూళ్లు లక్ష్యం సాధించడానికి అనంతపురం డివిజన్‌లోని టీం బాగా పనిచేసిందన్నారు. జనవరి, ఫిబ్రవరిలో పరిస్థితులు బాగా లేదని, అయినా కూడా జీఎస్టీ రెవెన్యూ వసూళ్లు లక్ష్యం సాధించడం సంతోషకరంగా ఉందన్నారు. జీఎస్టీ రెవెన్యూ వసూళ్లు విషయంలో తాను చెప్పకముందే డీసీ, ఏసీలు తన టీంతో కలిసి ముందుకెళ్లడం సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా సీనియర్ అసిస్టెంట్ విజయసింహ తనకు కుడి భుజం లాంటి వారని, అలాంటి మంచి ఉద్యోగి తన వద్దనే ఉంటూ పనిచేయడం వలన రెవెన్యూ వసూళ్లు లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. అతను ఎంత పనిచేసినా,ఇంకా పని చేయాలనే ఆలోచనతో ఉండటాన్ని చూసి అతను పని చేసే విషయంలో తాను అతన్ని స్ఫూర్తిగా తీసుకున్నానన్నారు. అతను మాదిరిగా పనిచేయడానికి ఇతర ఉద్యోగులు కూడా ముందుకు రావాలని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే స్ఫూర్తితోనే అందరం కలిసి కట్టుగా పనిచేసి ప్రభుత్వం జిల్లాకు ఇచ్చే రెవెన్యూ వసూళ్లు లక్ష్యంను సాధిద్దామన్నారు. అంతకముందు డీసీ, సీటీవోలు, సంఘాల నాయకులు, ఉద్యోగులు జేసీ లాంటి మంచి మనసున్న అధికారి మా జిల్లాకు జేసీగా రావడం చాలా సంతోషంగా ఉందని కొనియడారు. అనంతరం ఒక్కొ సర్కిల్ నుండి బాగా పనిచేసిన ఉద్యోగులను గుర్తించి జేసీ చేతులు మీదుగా బహుమతులు అందజేసి, అభినందించారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ విజయసింహకు నగదు బహుమతి అందజేసి, శాతువాతో సన్మానించారు. ఆ తర్వాత జేసీని శాలువా, పుష్పగుచ్చంలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ జేసీ కార్యాలయం మేనేజర్ సంజీవరెడ్డి, డీసీటీవోలే, ఏసీటీవోలు, ఏపీజీఈఏ అనంతపురం సిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, ఏపీసీటీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ బాబు, జిల్లా అధ్యక్షులు శాంతముని, సీటీ సర్వీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జ్యోతిరామ్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి ఊరట

- గెస్ట్‌హౌస్ వివాదంలో స్టేటస్‌కో వి

లింగ నిర్ధారణ చేస్తూ కఠిన చర్యలు తప్పవు...

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

లింగ నిర్ధారణపై అవగాహన కల్పిస్తున్న వక్తలు

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ కార్యాలయ పరిపాలనా అదికారి ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ పరిపాలనా అధికారి ఈశ్వరమ్మ అధ్యక్షతన స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994పై గ్రామస్థాయి ఆర్గనైజేషన్(విఓ మీటింగ్స్) మరియు గ్రామస్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు ఆరోగ్య, అంగన్వాడీ కార్యకర్తలు మరియు సూపర్వైజర్ల ద్వారా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఐసిడిఎస్ సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భణీస్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే పిసిపిఎన్టిటి ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్‌ను సీజ్ చేయడం జరుగుతుందన్నారు అనంతరం కన్వీనర్ అధికారి డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ హైస్కూల్స్ మరియు కేజీబీవిలు మరియు ప్రైవేటు మరియు గవర్నమెంట్ విద్యాసంస్థలలో గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, క్షేత్ర స్థాయిలో గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ పిసిపిఎన్డీటి సెక్స్ సెలక్షన్ నేరమని, ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమేనని తెలియజేశారు. ఆరోగ్యవిద్యాబోధకులు డాక్టర్ కెంచెలక్ష్మినారాయణ మాట్లాడుతూ గర్భస్రావం కు అవసరమైన మాత్రలు వైద్యుడు సిఫార్సు లేకుండా మందుల షాపుల యజమానులు అమ్మడం నేరమన్నాఉ. దీనిపై డ్రగ్ ఇన్స్పెక్టర్ అన్ని మందుల దుకాణాలు పరిశీలించి వారికి వచ్చిన స్టాకు అమ్మిన గర్భస్రావ మందుల వివరాలు సమర్పించాలని తెలిపారు. ఈ కూర్యక్రమంలో కమిటి సభ్యులు ప్రైవేటు ఆసుపత్రి గైనకాలిస్ట్ డాక్టర్ గిరికుమారి, డాక్టర్ స్వప్న, ఆర్డీటి డాక్టర్లు, ఎస్సై కృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ, స్వచ్ఛంద సేవకులు లయన్ తిమ్మారెడ్డి, లయన్స్ క్లబ్ మమెంటర్ మల్లికార్జునస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి, హెల్త్ అసిస్టెంట్ జాన్‌సన్, డిఈఓ తిప్పేస్వామి, పట్టణంలోఉన్న అన్నిమెడికల్ షాపులయజమానులు పాల్గొన్నారు

జాతీయ రహదారి పక్కన అనాధ శవం...

డి.హీరేహాళ్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:

జాతీయ రహదారి పక్కన మృతి చెందిన గుర్తు తెలలియని వ్యక్తి(75)

బళ్లారి నుండి డి.హీరేహాళ్ మీదుగా బెంగళూరు వెళ్లే 150ఏ జాతీయ రహదారి పక్కన గుర్తుతెలియని వ్యక్తి(75) మృతి చెందినట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు శుక్రవారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని లింగమనహాళ్లి హైవే వద్ద ఒక గుర్తు తెలియని పురుష అనాధ శవం పడి ఉన్నదని, మృతుడి వయస్సు 75సంవత్సరాలు ఉండవచ్చన్నారు. ఎత్తు 5అడుగులు, బక్క పలుచగా ఉండి, నీలం రంగు చొక్కా, డార్క్ సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని, ఈ వ్యక్తి గత కొన్ని రోజులుగా చుట్టుపక్కల అడ్డుక్కు తింటున్నట్లు చుట్టుపక్కల వారి సమాచారమని ఎస్సై తెలిపారు. భోజనం చేస్తూ తాగడానికి నీరులేక మృతి చెందినట్లు చుట్టు పక్కల వారి సమాచారమనని ఎవరైనా గుర్తు పట్టిన యెడల 9490109174ఈ మొబైల్ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరని డి.హీరేహాళ్ ఎస్సై తెలిపారు.

మార్కెట్‌యార్డు ఛైర్మెన్ గా గొడిశెలపల్లి హనుమంతరెడ్డి

రాయదుర్గం, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:

గొడిశెలపల్లి హనుమతరెడ్డి ఫైల్‌ఫోటో

రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మెన్ డి.హీరేహాళ్ మండలం లోని గొడిశెలపల్లి గ్రామానికి చెందిన హనుమంతరెడ్డిని నియమించా రు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 38మార్కెట్‌యార్డు కమిటిల ఛైర్మెన్ల రెండోవిడత జాబిత శుక్రవారం సాయం కాలం విడుదల చేసింది. అందులో రాయదుర్గం నియోజకవర్గం మార్కెట్ యార్డు ఛైర్మెన్‌గా గొడిశెలపల్లికి చెందిన హనుమంతరెడ్డి ప్రకటించారు. డి.హీరేహాళ్ తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ గా, పార్టీసీనియర్‌నేతగా హనుమంతరెడ్డి పార్టీకి అనేక సేవలు అందించారు. ఆయనసేవలను గుర్తించి స్థానికఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఈ పధవికి ఆయన పేరును సిఫార్సుచేశారు. తనకు ఈపదవి అప్పగించడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, ప్రభుత్వవిప్ కాలవ శ్రీనివాసులకు హనుమంతరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

అకాల వర్షానికి నేలపాలైన పంటలు

కంబదూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త

పంట పొలాలను పరిశీలిస్తున్న ఉద్యాన వ్యవసాయ శాఖ అధికారులు

కంబదూరు మండలంలోని గుద్దెళ్ల గ్రామంలో లీలావతి ,గుద్దెళ్ల హారి అనే ఇద్దరి రైతులకు సంబంధించిన 10 ఎకరాల పొలం నందు కాకరకాయ, బీరకాయ పంట సాగు చేశారు. చేతి కొచ్చిన బీర కాయ,కాకర కాయ పంట గురువారం రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా తడిచి నేలపాలైందనీ రైతు రైతులు బాధను వ్యక్తం చేశారు. దీంతో రూ .10 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఆవేదన వెలిబుచ్చారు. విషయం తెలుసుకున్న ఉద్యానవన శాఖాధికారి గౌసియాభి,అగ్రికల్చర్ అసిస్టెంట్ సునీల్ ,విఆర్వో పక్కీరప్ప పొలాల్ని సందర్శించి జరిగిన నష్టం వివరాలను బాధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. జరిగిన నష్టాన్ని నివేదిక రూపంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి,ప్రభుత్వానికి తగు నివేదికలు పంపి నష్టపరిహారం అందేలా తగు చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

నేటి అర్ధరాత్రి నుంచి శ్రీరామి రెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల నిరవధిక సమ్మె

యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు

ఉరవకొండ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఏప్రిల్ 5న అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు శ్రీరామిరెడ్డి వాటర్ సప్లయ్ స్కీం వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు, అధ్యక్షులు ఆర్.ఎర్రిస్వామి, కార్యదర్శి జి.రాము, కోశాధికారి వన్నూరుస్వామి తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బకాయిలు , వేతనాలు, పిఎఫ్ చెల్లిస్తామని గతం 2024లో పీపీఏబీ అక్టోబర్ లో జరిగిన ఒప్పందం 2025 ఫిబ్రవరి 20 న కళ్యాణదుర్గంలో జరిగిన ఒప్పందాలు అమలు చేయనందున ప్రభుత్వమే సమ్మె చేసే పరిస్థితి కల్పించిందన్నారు. బకాయిలు అన్ని కార్మికుల ఖాతాలో వేసినపుడు మాత్రమే సమ్మె విరమణ జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి కార్మికుల బకాయిలు చెల్లించాలని కోరుతున్నామన్నారు.

కొండూరు వేణు ప్రత్యామ్నాయం చూపించాకే చర్య తీసుకోండి

మున్సిపల్ అధికారులతో కొండూరు వేణు వాగ్వాదం

హిందూపురం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ప్రశ్నిస్తున్న వైసిపి నాయకులు

పట్టణంలోని నంది సర్కిల్ వద్ద సూరప్ప కుంట చెరువు కట్టపై ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు శుక్రవారం ఉదయం చర్యలు చేపట్టారు. జెసిబి వాహనంతో నిర్మాణాలను తొలగించేందుకు ప్రయత్నించగా స్థానికంగా ఉన్నవారు అడ్డుపడ్డారు. వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి అక్కడికి చేరుకొని వారికి మద్దతుగా నిలిచారు. ముందస్తుగా నోటీసులు ఇవ్వకుండా చర్యలు ఎలా తీసుకుంటారని అధికారులను నిలదీశారు. పట్టణంలో బడా బాబులు కబ్జాలు చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అంతేకాకుండా రోడ్లు డ్రైనేజీల సౌకర్యం కూడా సరిగా లేదని మొదట వాటిపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. చాలాకాలంగా ఇక్కడ నిర్మాణాలు చేసుకున్న వారికి వేరే చోట స్థలం చూపించిన తర్వాతే ఖాళీ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూపురం నియోజకవర్గంలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యేకు చెప్పుకుందామని ఆశిస్తే ఆయన ఇక్కడ అందుబాటులో ఉండడని అన్నారు. ఇది ప్రజల దౌర్భాగ్యం అని పేర్కొన్నారు. వివాదం తీవ్రమై వాదోపవాదాలు జరగడంతో మున్సిపల్ అధికారులు వెనుదిరిగారు.

టిడిపి కార్యకర్త మృతదేహానికి మంత్రి నివాళి

పరిగి ఏప్రిల్ 04 ప్రభాతవార్త

హేమంత్ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి సవితమ్మ

పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త హేమంత్ కుమార్ ఇసుక దిబ్బ కూలి గురువారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ శుక్రవారం గ్రామానికి వెళ్లి హేమంత్ మృతదేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి, పూల మాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ హేమంత్ కుమార్ చనిపోవడం చాలా బాధాకరమని పార్టీలో చురుగ్గా పనిచేసేవాడని అన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ అండుగా ఉంటుందని భరోసాకల్పించారు ఈకార్యక్రమంలో టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గొడవలకు దూరంగా ఉండండి

హిందూపురం టౌన్ ఏప్రిల్ 04 ప్రభాతవార్త

స్థానికులతో మాట్లాడుతున్న పోలీసులు

గ్రామంలో ప్రతి ఒక్కరు గొడవలకు దూరంగా ఉంటూ గ్రామంలో ప్రశాంత వాతావరణంలో జీవించాలని హిందూపురం అప్గ్రేడ్ ఆంజనేయులు గ్రామస్తులకు సూచించారు శుక్రవారం ఉదయం చౌలూరు గ్రామంలో సిఐలు ఆంజనేయులు, కరీం, జనార్ధన్ సిబ్బందితో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా పలు గృహాలను తనిఖీ చేసి రికార్డులు లేని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించారు ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తకు పరామర్శ

హిందూపురం ఏప్రిల్ 4 ప్రభాతవార్త



వివరాలు తెలుసుకుంటున్న వేణురెడ్డి

స్థానిక ముద్దిరెడ్డి పల్లిలో వైయస్సార్సీపీకి వంశీ అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చిరగా విషయం తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. మండల కన్వీనర్ రాము, శివశంకర్ రెడ్డి, చంద్ర, శబరీష్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా మంజుల వన్నూరుస్వామి

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంజుల వన్నూరు స్వామి

కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ కమిటీలో బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మంజుల వన్నూరుస్వామి డైరెక్టర్‌గా నియమితుల య్యారు పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించిన తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమీలినేని సురేంద్రబాబు కు మంజుల వన్నూరు స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమితులైన మంజోడవరం స్వామికి పలువురు మండల నాయకులు కార్యకర్తలు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నేడు పుట్టపర్తిలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కొత్తచెరువు ఏప్రిల్ 4 ప్రభాతవార్త.

స్వాతంత్ర సమరయోధులు రాజకీయవేత్త సంఘసంస్కర్త లోక్ ప్రతిపక్ష నాయకుడు అయిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను పుట్టపర్తి సాయి ఆరం నందు ఉదయం 10 గంటలకు నిర్వహించబడునని డి ఎస్ డబ్ల్యూ ఓ ఐ .శివ రంగ ప్రసాద ఓ ప్రకటన లో తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ప్రజాప్రతినిధులు మరియు అధికారుల చే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరణ నిర్వహించబడును జిల్లా దళిత సంఘ నాయకులు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు జిల్లా ప్రజలు హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

డైట్‌లో లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ఏప్రిల్ 16,17 న రాత పరీక్ష 19వ తేదీ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులు ఎంపిక

కొత్తచెరువు ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా లో అర్హులైన అభ్యర్థులు బుక్కపట్నం డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న 16 లెక్చరర్ పోస్టులకు ఎఫ్ఎస్‌టిసి విధానంలో ఈనెల 10వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని డైట్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రభుత్వ జిల్లా పరిషత్ మున్సిపల్ యాజమాన్య పాఠశాలలో పనిచేస్తున్న 58 సంవత్సరాలలోపు ఉన్న టీచర్లు దరఖాస్తు చేసుకోవాలి స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ , ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు ఈ పోస్టులకు అర్హులు దరఖాస్తులను దరఖాస్తులనుఏప్రిల్ పదో తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు బుక్కపట్నం డైట్ కళాశాలలో అందజేయాలన్నారు ఏప్రిల్ 16, 17 తేదీలలో అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించబడును అనంతరం 19వ తేదీ కమిటీ ఆధ్వర్యంలో (మౌఖిక పరీక్ష) ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను సెలెక్ట్ చేయబడును మరిన్ని వివరాలకు ప్రిన్సిపల్ మొబైల్ నెంబర్ 9949993712,8500850380 నెంబర్లను సంప్రదించండి

తారురోడ్డుకు కోటిరూపాయలు నిధులు మంజూరుతో మాజీ ఎమ్మెల్సీకి సన్మానం

అమరాపురం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీకి సన్మానం దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణం లో వీరాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం నుండి వీరాపురం గ్రామానికి తారు రోడ్డు నిర్మాణమునకు కోటి రూపాయలను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు నిధులు మంజూరుకు కృషి చేయడంతో మాజీ ఎమ్మెల్సీకి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. త్వరలో పనులు కూడా కాంట్రాక్టర్ ప్రారంభిస్తారని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ తెలిపారు. ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప, డీలర్ రమేష్, మాజీ డీలర్ రఘు, మాలప్ప, భరత్ ,దేవరాజ్, శివకుమార్ ,శివప్ప, సిద్దేశ్వర నాగరాజు ,రంగనాథ్, తదితరులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, యువ నాయకుడు శివకుమార్ యాదవ్ ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పట్టణ తెలుగువత అధ్యక్షుడు నాగరాజు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి అగ్రహారం నవీన్ ,జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి ,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షుడు బాలేపల్లి రాజు, ఉపాధ్యక్షుడు గొల్ల మారనపల్లి రామచంద్రప్ప,మాజీ ఎంపీటీసీ లు శివకుమార్ ,రవి ప్రకాష్, చంద్రప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప, ఓంకార్ స్వామి, డీలర్ నాగరాజు , దాదాపీర్, తమ్మరాయప్ప, శివకుమార్ ,తిప్పజ్జ, క్లస్టర్ ఇన్చార్జులు కృష్ణమూర్తి ,రవి ,యంజారప్ప,పుల్లికుంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ హౌసింగ్ బిల్లుల చెల్లింపులో రూ.1.35 కోట్లు అవినీతి

- పేద లబ్దిదారుల సొమ్మును పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి
- విలేఖరుల సమావేశంలో టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్

ఉరవకొండ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పథకం ద్వారా హౌసింగ్ బేస్‌మట్టం బిల్లుల చెల్లింపులో 1.35 కోట్ల రూపాయలు మేర అవినీతి జరిగిందని తెలుగుదేశం పార్టీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ వాపోయారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మధ్యాన్నం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతేటి వెంకటేష్ మాట్లాడుతూ కొనకొండ్ల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా 538 ఇళ్లకు బేస్ మట్టం బిల్లు ఒక్కొక్క లబ్దిదారుకు 30వేల రూపాయలు చొప్పున 1.50 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు బేస్‌మట్టంకు సంబంధించి ఒక్కో లబ్దిదారుకు 28వేల రూపాయలు నుంచి 30వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో పడ్డాయన్నారు. అయితే కొనకొండ్లలో మాత్రం బేస్‌మట్టం బిల్లు లబ్దిదారు ఐదీకు కేవలం 3వేల రూపాయల నుండి 4వేల రూపాయల వరకు మాత్రమే పడ్డాయన్నారు. మిగిలిన మొత్తం 26వేల రూపాయలు చొప్పున 1.35 కోట్ల రూపాయలను గత ప్రభుత్వంలో అధికారులు సిబ్బందితో కలిసి కుమ్మక్కై ఇతర జాబ్ కార్డులకు మళ్లించుకొని దోపిడి చేశారన్నారు. 538 మంది లబ్దిదారులకు గత ప్రభుత్వంలో వైఎస్సార్‌సీపీ నేతలు పట్టాలు పంపిణీ చేశారని ఇల్లు కట్టుకునే స్థోమతలేక వారు ప్రభుత్వంపై ఆధారపడితే వాళ్లకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. పేదల సొమ్మును ఎవరైతే కాజేశారో వారివద్ద నుండి రికవరీచేసి బాధితులకు న్యాయం చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొత్త కురువ సుధాకర్, టీడీపీ నాయకులు మోహన్‌రావు, కొనకొండ్ల ఉప సర్పంచ్ హరిప్రసాద్, మాజీ ఎంపీటీసీ బెస్త నాగన్న, మండి ఎర్రిస్వామి, ప్యాపిలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి పై అడవి పంది దాడి

తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి

కంబదూరు, ఏప్రిల్ 04, ప్రభాత వార్త

విద్యార్థిని పరామర్శిస్తున్న అటవీశాఖ అధికారులు

విద్యార్థిపై అడవి పంది దాడి చేసిన ఘటన కంబదూరు మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బొమ్మలాట అంజి కుమారుడైన బొమ్మలాట రామన్న (చరణ్) అనే విద్యార్థి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి చదువుకుంటున్నాడు. రోజు లాగానే విద్యార్థి సైకిపై పాఠశాలకు వెళ్తున్న క్రమంలో గుండ్లపల్లి సమీపంలోని అరటి తోట లోపల నుంచి అడవి పంది అడ్డు రావడంతో విద్యార్థి అదుపు తప్పి కిందికి పడగా అడవి పంది దాడి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో తీవ్ర గాయాలైన విద్యార్థిని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ మల్లికార్జున, మండల బీట్ అధికారి రామేశ్వరమ్మ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినీ పరామర్శించడంతోపాటు ఆరోగ్యం గూర్చి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు , అటవీ శాఖ అధికారులు తెలియజేశారు.

కూరగాయల మార్కెట్....బైపాస్ రోడ్డు విస్తరణకు శ్రీకారం

-వారంలోపు పనులు ప్రారంభానికి మంత్రి సమక్షంలో అధికారులు, మేజర్ పంచాయతీ సర్పంచు నిర్ణయం

గోరంట్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మంత్రితో చర్చిస్తున్న అధికారులు, సర్పంచు

మేజర్ పంచాయతీ పరిధిలోని గోరంట్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్, బైపాస్ రోడ్డు విస్తరణ కోసం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ సమక్షంలో స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచు సరోజనాగేనాయక్ ఆర్అండ్‌బి అధికారులతోచర్చిం చడం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి పెనుగొండ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో శుక్రవారంనప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు విస్తరణపై నిర్ణయం తీసుకోవడం జరిగిందని, వచ్చే వారంలోపు పనులను మంత్రి చేతుల మీదుగా ప్రారంభం చేయబోతున్నట్లు సర్పంచు సరోజనాగేనాయక్ తెలిపారు. ప్రధానంగా బైపాస్ రోడ్డులోని డివైడర్లకు ఒకవైపున ఏడున్నర మీటర్ల చొప్పున రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.

విద్యాభివృద్ధికి సహకరిస్తాం

-ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జయరాంను కలిసిన విద్యాధికారులు

గుత్తి మండలం వ్యాప్తంగా విద్యాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖాధికారి రవినాయక్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల పునఃవ్యవస్థీకరణ అంశంలో వచ్చిన ఫిర్యాదుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బేతాపల్లిలో ఉన్నత పాఠశాల సంబంధించి నూతన తరగతి గదులను నిర్మించాలని, ఎంఇఒ రవినాయక్ కోరగా ప్రతిపాదన ఇవ్వాలని ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల గురించి వారు చర్చించారు.

ఘనంగా "గేట్స్ కళాశాల" వార్షికోత్సవ వేడుకలు

గుత్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమం లో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, సత్ప్రవర్తనను కలిగి వుండాలన్నారు. అంతేకాకుండా శాస్త్ర సాంకేతికత రంగంలో మార్పులను గమనించి కొత్త ఆవిష్కరణలు చేసే నైపుణ్యాలను పెంపొందించుకోవాల న్నారు. భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ పైనే ఆధారపడి వుందని విద్యార

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

- విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెలనాసర్‌జి

విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెలనాసర్‌జి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఎన్డీఏ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెలనాసర్‌జి శుక్రవారం అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు, కుళ్లాయి స్వామి మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చడంలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర ప్రభుత్వంపైన మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నటువంటి సమయంలో మేము అధికారంలోకొస్తే విద్యార్థులకు పెద్దపీట వేస్తామని, సంక్షేమ పథకాలు సకాలంలో అందిస్తామని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను నమ్మబలికి ఓట్లు వేపించుకొని గద్దెనెక్కిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలల గడుస్తున్నా విద్యారంగా సమస్యలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాష్ట్ర ప్రభుత్వంపైన ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఆఫీస్ బేరర్స్ నరసింహా, రాధాజ్యోతి, వెంకటనాయక్, వంశీ, మంజునాథ్, చందు, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, ఉమామహేష్, వినోద్‌నవీన్ మోళి, స్రవంతి, నాని, రాజేష్, రాజు, పవన్, అఖిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

8న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ భవనం నందు ఈనెల 8న మంగళవారం ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తేజోష్ణ శుక్రవారం 'ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీల సర్పంచులు, మండలస్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామని తెలిపారు. ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు సమావేశంలో పాల్గొనేందుకు అనుమతి తెదంటూ మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబందించి ప్రగతి నివేధికలను శనివారం లోపు కార్యాలయంలో అందజేయాలన్నారు. వ్యవసాయం, విద్య, స్త్రీ శిశు సంక్షేమం, గృహనిర్మాణం, హార్టికల్చర్, రోడ్డు రవాణా, రెవెన్యూ, గ్రామీణ త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, పశుపోషణ, పశుసంవర్ధకం, ఐకేపి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశాలపై సమీక్షించటం జరుగుతుందని, అధికారులంతా తమ శాఖలకు సంబందించిన ప్రగతి నివేదికలతో హాజరువ్వాలని ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడించారు.

లయన్స్‌క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం

డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

పామిడి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

శ్రీ వాసవీ కళ్యాణ మండపం నందు ఈనెల 13న ఆదివారం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆసంస్థ వ్యవస్థాక అద్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు శుక్రవారం 'ప్రభాతవార్త' ద్వార తెలిపారు. బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేసి ఆసుపత్రి వారే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరేషన్ల అనంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్యశిభిరానికి హాజరయ్యే వారంతా ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు తీసుకుని రావాలని ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు కోరారు.

రాయలసీమ నాటక రచనాపోటీల ఫలితాలు

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్తబ్యూరో

ప్రముఖ రచయిత, రాయలసీమ ఉద్యమనేత డా.ఎం.వి.రమణారెడ్డి స్మారకంగా నిర్వహించిన రాయలసీమ నాటక రచనాపోటీల ఫలితాలను రమణారెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం నాడు రాయలసీమ సాంస్కృతిక వేదిక సమన్వయకర్త డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి అనంతపురంలో ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతపురము కేంద్రంగా కొనసాగిన ఈ సీమనాటక రచనా పోటీలలో ఎంపికైన రచనలకు ఇరవై వేల రూపాయలను బహుమతులుగా అందచేసారు. ప్రథమ బహుమతిని "దేవరమాన్యం" నాటకం రాసిన ప్రసిద్ధ రచయిత డా.వి.ఆర్.రాసాని, తిరుపతి వారు అందుకొన్నారు. ద్వితీయ బహుమతులను కొత్త సేద్యగాళ్లు నాటిక డా.పామిరెడ్డి దామోదర్ రెడ్డి, అనంతపురము వారు నల్లకాలర్ నాటిక పాణ్యం దత్తశర్మ, హైదరాబాదు వారు అందుకొన్నారు. తృతీయ బహుమతులను సమిధలు నాటిక శొంఠి జయప్రకాశ్, హిందూపురం వారికి, పరివర్తన నాటిక గురవేపల్లి నరసింహులు కళ్యాణదుర్గం వారు అందుకున్నారు. అలాగే ప్రత్యేక బహుమతులు కిందవేటకొడవలి వెంకట నాగేంద్ర మాగంటి, ఏలూరు జిల్లా వారికి, చిన్నారిరేఖ డి.పర్వతయ్య, కర్నూలు వారికి, విజేత పి.వి శేషారత్నం, విశాఖపట్నం వారికి, సఖ్యత చతుర్వేదుల చెంచు సుబ్బయ్య శర్మ, చెన్నై వారు అందుకొన్నారు. కాగా రాయలసీమ ప్రాంత సమాజ స్థితిగతులను నాటక ప్రక్రియ ద్వారా వెలుగులోకి తీసుక వచ్చి సీమ ప్రజలకు మరింత అవగాహన కలిగించాలనే లక్ష్యంతో సాగిన ఈ పోటీలు విజయవంతమయ్యాని నాటక పోటీల సమన్వయకర్త డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి, సభ్యులు రవికుమార్, డా.యస్.వాసంతిలు తెలిపారు.

రీజినల్ మేనేజర్ కార్యాలయంలో డిపో మేనేజర్లుతో సమీక్షా సమావేశం

- రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని

డిపో మేనేజర్లతో సమావేశమైన ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అనంతపురంలోని రీజినల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని డిపో మేనేజర్లతో రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ బస్సులు ఎల్లపుడూ ప్రయాణికులకు సౌకర్యవంతంగా సమయానుగుణంగా వుండేలా చూడాలన్నారు. సెక్టర్ వారీగా బస్ సర్వీస్ పనితీరు సమీక్షించి పనితీరు బాగా లేని సర్వీసులను పరిశీలించి రీ షెడ్యూల్ చేయాలని సూచించారు. ఎండాకాలంలో డ్రైవర్లు, కండక్టర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియచేశారు. అన్ని డిపోల్లో ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు అవగాహన కల్పించాలని, ప్రమాదాలు జరుగు ప్రదేశాలను గుర్తించి అక్కడ జాగ్రత్తగా, అప్రమత్తంగా బస్సును నడిపి సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే ధ్యేయంగా డ్రైవర్లు, కండక్టర్లు పని చేయాలని సూచించారు. మెకానికల్ విభాగంను పరిశీలించి కెఎంపిఎల్‌ని పెంచాలని, బ్రేక్ డౌన్ తగ్గించి ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందిచడమే ధ్యేయంగా పని చేయాలని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో డిప్యూటి సిటిఎం కె.శ్రీలక్ష్మీ, డిప్యూటి సిఎంఇ రమేష్‌బాబు, అనంతపురం జిల్లాలోని డిపో మేనేజర్లు పి. నాగభూపాల్, జి.ఎల్ శంకర్, కె.వి గంగాధర్, జె.ఎస్. రావు, హంపన్న, పిఓడి చంద్రాయుడు, ఆర్ఎం కార్యాలయం ఎస్‌టిఐ ఎం. నాగార్జున, ఎఎంఎఫ్ ఎం.సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలు ప్రారంభించాలి

- వర్మీ కంపోస్ట్ షెడ్లను పరిశీలించిన డిపిఓ టి.నాగరాజునాయుడు

వర్మీకంపోస్టుయార్డును పరిశీలిస్తున్న డిపిఓ నాగరాజునాయుడు

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో 839 చలివేంద్రాలను ప్రారంభించాలని కార్యదర్శులకు సూచనలు ఇచ్చినట్లు జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటు, అభివృద్ధి పనులు తదితర అంశాలను వెల్లడించారు. మండుతున్న ఎండల కారణంగా ఈ చలివేంద్రాల ద్వారా ప్రజల దాహం తీర్చడానికి ఉపయోగకరంగా వుంటున్నాయన్నారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ కార్యక్రమాలను పరిశీలించామన్నారు. పురవీధులు శుభ్రంగా వుండే విధంగా ఆ గ్రామ ప్రజలను కూడా చైతన్యవంతులు చేశామన్నారు. వర్మీ కంపోస్టు ఎరువులను తయారు చేయడానికి చెట్లతో పాటు తొట్లు కూడా నిర్మించామన్నారు. ఈ ఎరువుల ద్వారా వ్యవసాయపరంగా రైతులు పొలాల్లో తమ పంటలకు వేసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ ఎరువులు వాడడం వల్ల ఎలాంటి రోగాలు రాకుండా మంచి కూరగాయలు పండించుకోవచ్చన్నారు. పలు పంచాయతీల్లో వర్మీ కంపోస్ట్ కోసం నిర్మించిన షెడ్లు తొట్లను పరిశీలించామన్నారు. అలాగే గ్రామ పంచాయతీల్లో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అలాగే ఇంటి పన్నులు వసూళ్లు కూడా పూర్తి చేయాలని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు తెలియచేశామని ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ఆక్రమించి కట్టుకున్న ఇళ్లను తొలగించుకోవాలి

రోడ్డును ఆక్రమించి ఇళ్లు కట్టుకున్న వారితో మాట్లాడుతున్న అధికారులు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ సచివాలయం 3 పరిధిలో కొంతమంది వ్యక్తులు రోడ్డును ఆక్రమించి రోడ్డుపై ఇల్లు నిర్మించుకున్నా వారు వెంటనే తొలగించుకోవాలని ఎంపీడీవో దివాకర్ ఇంటి యజమానులకు తెలియజేశారు. కాలనీలలో కొంతమంది రోడ్డు ఆక్రమించుకొని రోడ్డుపై ఇంటి నిర్మాణాలు చేపట్టారని కాలనీ ప్రజలు పై అధికారులకు ఫిర్యాదు చేయడంతో పై అధికారులు రోడ్డుపై అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లను తొలగింప చేయాలని ఎంపీడీవోను ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు గురువారం ఆయన కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా, సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్ తో కలిసి కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ 33/12బి రోడ్డు ను ఆక్రమించుకొని నిర్మించుకున్న ఇళ్లను పరిశీలించి ఆక్రమించిన ఇళ్ల యజమానులకు గతము లోనే నోటీసులు జారీ చేయడం జరిగిందిని కావున వెంటనే సదరు ఇళ్లను తొలగించుకోవాలని ఇంటి యజమానులకు వారు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం

- ఎన్జిసి రీజినల్ కోఆర్డినేటర్ కె.ఆనంద్ భాస్కర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న అతిథులు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమని భావితరాలకు మనమిచ్చే విలువైన బహుమానం కలుషితం కాని వాతావరణాన్నేనని నేషనల్ గ్రీన్ కార్ప్ రీజినల్ కోఆర్డినేటర్ కె.ఆనంద్ భాస్కర్ తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మిసినర్జీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో "పర్యావరణం సుస్థిర అభివృద్ధి" అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవులు, నిర్జీవులు పర్యావరణంలో భాగమని మానవులైన మనము, సమస్త ప్రాణకోటి పర్యావరణంపై ఆధారపడి ఉన్నాయని ఒక జీవి పుట్టడానికి, జీవించడానికి పర్యావరణం చాలా ముఖ్యమని అన్నారు. ఒక దేశం యొక్క సుస్థిర అభివృద్ధి పర్యావరణ పరిరక్షణలోనే దాగి ఉందని దాన్ని కాపాడే ఉద్యమంలో మీరంతా భాగస్వాములు కావాలని, స్కూలు స్థాయి నుంచే వాతావరణానికి హాని కలిగించే విషయాల పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. శాస్త్రీయ విజ్ఞానం పట్ల విద్యార్థులకు అవగాహన చాలా అవసరమని దానిపై నిరంతర కృషి ఉండాలని ప్రధానవక్త కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం.వంశీకృష్ణ తెలియజేశారు. సైన్స్ ఎంత అభివృద్ధి చెందుతుందో ఆ దేశం కూడా అంతటి ఉన్నత స్థాయిలో ఉంటుందని మీరంతా శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ రూప కర్తలుగా మారాలని ఆయన విద్యార్థులను కోరారు. జెవివి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "పర్యావరణంసుస్థిర అభివృద్ధి" పై రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి లక్ష్మీ సినర్జీ విద్యార్థులకు రావడం చాలా సంతోషమని జెవివి నగర గౌరవాధ్యక్షురాలు డాక్టర్ పి.ప్రసూన అన్నారు. కాలుష్యరహిత సమాజ నిర్మాణం కోసం వారు చేసిన ప్రయోగమే వారిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టిందని ఆమె తెలియజేశారు. సదస్సు అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, పుస్తకాలను అందించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మానవతా తరిమెల అమర్నాథ్ రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి, జెవివి నాయకులు రామిరెడ్డి, తిరుపాలు, రామకృష్ణ, లక్ష్మినారాయణ, ప్రసాద్, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

సర్టిపికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోండి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున

చిరుతల మల్లికార్జున

అనంతపురం ఏప్రిల్ 04 ప్రభాతవార్త

అకాల వర్షంతో జిల్లా వ్యాప్తంగా పండ్ల తోటల రైతులు, వరి,కాయగూరలు మొక్కజొన్న తదితర పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే ప్రభుత్వం స్పందించి క్షేత్ర స్థాయిలో రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా చేతికి వచ్చిన పంటలు నేలపాలౌవడం జరిగిందని పలు చోట్ల వర్షపు నీటిలో పంటలు కొట్టుకొని పోయాయని లక్షలాది రూపాయల పంటలను రైతు నష్టపోవడం జరిగింది. రైతాంగమును అపార నష్టానికి గురి చేసిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించి రైతులకు పంట నష్ట పరిహారము అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. జిల్లావ్యాప్తంగా చాలా ప్రాంతాలలో కీలకదశలో అరటి,మామిడి తదితర పంటలు కాయలు నేల కొరిగి తీవ్ర నష్టం కలిగించిందని అందుకోసం రైతులను ఆదుకో వడానికి,అగ్రికల్చరల్ అధికా రులు తక్షణమే స్పందించి నష్టపోయిన పంటపోలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను గుర్తించి నివేదికలు ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పొలాలను పరిశీలించి నివేదికలు తయారుచేసి ఆధు కోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా ప్రభుత్వాన్ని కోరడమైందన్నారు. వాణిజ్య పంటలకు ఎకరాకు రూ. 50 వేలు, పండ్ల తోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని అకాల వర్షంను దృష్టిలో పెట్టుకుని ఈ నష్టాన్ని ప్రత్యేక విపత్తుగా భావించి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది.

ప్రాథమిక నష్టం అంచనా నివేదిక తయారీ

- తహశీల్దారు బ్రహ్మయ్య

వరి పొలాలను పరిశీలిస్తున్న తహశీల్దారు బ్రహ్మయ్య

అకాల వర్షానికి నేలరాలిన మామిడి

శింగనమల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

గురువారం అకాల వర్షానికి మండల వ్యాప్తంగా దెబ్బతిన్న వరి ఇతర పంటలను శుక్రవారం తహశీల్దారు బ్రహ్మయ్య, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, రీ సర్వే డిప్యూటి తహశీల్దారు పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ.. 120 ఎకరాలలో వరి పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నష్టం అంచనా నివేదిక తయారు చేయడం జరిగిందని, జులా కాలువ, కొరివిపల్లి, కల్లుమడి తదితర గ్రామాల్లో వరి పంట నేలకొరిగి నష్టం వాటిల్లినట్లు చిన్న జలాలపురం గ్రామంలో మామిడి కాయలు రాలి రైతుకు నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమికంగా జరిగిన పంట నష్టం అంచనా నివేదిక తయారు చేసినట్లు వారు తెలిపారు.

రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కిన బిజెపి: సిపిఎం

అనంతపురం ఏప్రిల్ 04 ప్రభాతవార్త

లౌకికవాదం, సమానత్వం, ప్రజాస్వామ్యం వంటి రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప, నగర కార్యదర్శి వి. రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని ప్రధానమైన మసీదుల వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 మేనిఫెస్టోలో బిజెపి వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని, వక్ఫ్ బోర్డులకు అధికారం కలిపిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఆ హామీలను పూర్తిగా విస్మరించి మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లిం సమాజాన్ని లక్ష్యంగానే తీసుకొచ్చారని విమర్శించారు. బిజెపి తన ఓటు బ్యాంకు ను బలోపేతం చేసుకోవడం కోసం సమాజంలో మత ఉద్రిక్తత రేకెత్తించడానికి ప్రతిపాదిత చట్టాన్ని ఉపయోగిస్తుందని విమర్శించారు. ఈ బిల్లు మత స్వేచ్ఛ ను హరించేలా ఉందన్నారు. కావున వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని నిలిపివేయాలి సిపిఎం పార్టీ కోరింది .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, వెంకటనారాయణ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, మసూద్ ,ఇర్ఫాన్ నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ శీన, బుల్లె రాజు, వెంకటేశు, బాలకృష్ణ, ఓబులేసు సిపిఎం పార్టీ రజక వృత్తిదారుల సంఘం నాయకులు రామాంజి శాఖ కార్యదర్శులు ఫక్రు, ఇస్మాయిల్ ,రామంజి, తులసి, సునీత ,పీరా, చాంద్ బాషా, దాదు, లక్ష్మన్న హాజీ వలీ, షరీఫ్, భాష తదితరులు పాల్గొన్నారు.

7వ తేది నుంచి ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

శింగనమల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉద్యాన శాఖ గోడౌన్‌లో ఉచిత కుట్టుశిక్షణ కేంద్రం ఏర్పాటుకు ఎంపిడిఓ భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భాస్కర్ మాట్లాడుతూ. ఈ నెల 7వ తేదిన ఎమ్మెల్యే బండారు శ్రావణి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తారని 400 మంది దరఖాస్తు చేసుకోగా మొదటి విడతలో 120 మంది సోమవారం నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందని ఉదయం 60 మందికి మధ్యాహ్నం 65 మందికి శిక్షణ ఉంటుందన్నారు. మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటుకు గోడౌన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

చేతిపంపుకు మరమ్మత్తులు చేయించండి

అనంతపురం రూరల్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

చేతి పంపును పరిశీలిస్తున్న అధికారులు

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచా యతీలో కక్కల పల్లి క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా, సచివాలయం 3 కార్యదర్శి పవన్ కుమార్, కార్మికులతో కలిసి ఎంపీడీవో దివాకర్ కాలనీలో పర్యటించి కాలనీలో గల చేతిపంపులను ఆయన పరిశీలించారు. కాలనీలో గల చేతి పంపు పనిచేయకపోవడంతో కాలనీలోగల చేతి పంపుకు మరమ్మతులు చేయించి ప్రజలకు వినియోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా కు ఎంపీడీవో దివాకర్ తెలియజేయడంతో తప్పకుండా పంచాయతీ కార్మికులను పిలిపించి సేతి పంపకు మరమ్మత్తు పనులు చేయించి కాలనీ ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటానని పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా ఎంపీడీవోకు తెలిపారు.

రైతులకు నష్టం మిగిల్చిన అకాల వర్షం

అనంతపురం (సప్తగిరి సర్కిల్), ఏప్రిల్ 04 ప్రభాతవార్త:

నిండు వేసవిలో అహ్లాదాన్ని అందించినట్టుగా గురువారం వచ్చిన వర్షంకు నగర ప్రజలకు ఆనందాన్ని ఇచ్చినప్పటికి రైతులకు మాత్రం ఈ వర్షం నష్టం మిగిల్చింది. వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం దాదాపు 114హెక్టార్లలో మొక్కజొన్న, వరి మొదలగు పంటలు ఈ వర్షానికి దెబ్బతిన్నాయని చెబుతున్నారు. ఈ నష్టం దాదాపుగా రూ.కోటి వరకు ఉండవచ్చని అంచనా వేశామన్నారు. ఇదే రీతిగా ఉద్యాన శాఖ అధికారులు అంచనా ప్రకారం 40హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్టు దీని విలువ దాదాపుగా రూ.65లక్షలు ఉండవచ్చని ఉద్యానశాఖ అధికారులు తెలియజేశారు. గురువారం కురిసిన వర్షం అత్యధికంగా అనంతపురం జిల్లాలోని శింగనమలలో 70.4ఎంఎం పడిందని, తర్వాత స్థానం అనంతపురం 48.8ఎంఎం, జిల్లాలో సగటు 19.3ఎంఎం వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెట్టడించారు.

కురుకుంట విద్యుత్ సబ్ స్టేషన్‌కు హెల్పర్ లైన్ మెన్ కేటాయించాలి

అనంతపురం రూరల్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కురుకుంటగ్రామపంచాయతీలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు లైన్ మ్యాన్, హెల్పర్ ను నియమించి విద్యుత్ సమస్య తలెత్తకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు, ప్రజలు కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ప్రజలు మాట్లాడుతూ కురుకుంట గ్రామపంచాయతీలో గల సబ్ స్టేషన్ కు, లైన్ మ్యాన్, హెల్పర్ లేక గ్రామంలో విద్యుత్ సమస్య ఏర్పడడం జరుగుతుందని అదేవిధంగా గ్రామంలో రెండు ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్లో, అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ కలవని గ్రామంలో విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడల్లా ఆ హాస్టల్లోనే విద్యార్థులతో పాటు, గ్రామంలోని రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని కావున జిల్లా అధికారులు స్పందించి కురుకుంట గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు లైన్ మ్యాన్, హెల్పర్ ను కేటాయించి గ్రామంలో ఎటువంటి విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు రైతులకు ప్రభుత్వ హాస్టల్లోని విద్యార్థులకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు రైతులు కోరారు. విద్యుత్ సమస్యపై ఏఈని వివరణ కోరగా. మండల వ్యాప్తంగా 8 లైన్మెన్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖాళీగా ఉన్న పోస్టులను ఫిలప్ చేయాలని పై అధికారులకు లెటర్ పంపడం జరిగిందని రూరల్ మండల్ ఏఈ సోమశేఖర్ తెలిపారు.

దెబ్బతిన్న పంట పొలాలు సందర్శన

**గార్లదిన్నె, ఏప్ర

04ATP13_04ATP13.qxd 04-04-2025 PM 10:41 Page 1

గత ఐదు సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి 9 నెలలలోనే చేసి చూపిస్తున్నాం- మంత్రి సవిత

నాలుగు కోట్ల 10 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి సవిత

భూమి పూజ చేస్తున్న మంత్రి సవిత తెదేపా నాయకులు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత కాంట్రాక్టర్ ధనుంజయ నాయుడు.

తురకల పట్నం చెరువులో జలహారతి స్తున్న మంత్రి సవిత గ్రామస్తులు.

రొద్దం. ఏప్రిల్ 4 ప్రభాతవార్త

గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టాక 9 నెలలోనే అభివృద్ధిని పరుగు పథంలో చేసి చూపిస్తా ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో వందల కోట్లతో అభివృద్ధి చేసి చూపిస్తున్నామని రొద్దం మండలలో భూమి పూజ కార్యక్రమంలో తెలియజేసింది ఈ సందర్భంగా మండల పరిధిలోని నెల్లూరు కల్వకుంట గ్రామానికి వెళ్లే రహదారిలో వంతెన నిర్మాణానికి రెండు కోట్ల 80 లక్షల రూపాయల నిధులు దొడగట్ట గ్రామం నుండి డియర్ కొట్టాల గ్రామానికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణానికి కోటి 30 లక్షల రూపాయల నిధులకు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టామని 9 నెలల్లో రొద్దం మండలంలో 73 పనులకు గాను 11 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు బ్రిడ్జుల నిర్మాణం శ్రీకారం చుట్టామని అదేవిధంగా ఎం జె బి స్కూల్ నిర్మాణం కోసం 17.5 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించామని తెలిపింది 50 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ వైద్యశాలలో ఒక నూతన భవనం ప్రారంభించామని అదేవిధంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఉద్దేశంతో మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో దొడగట్టలో సబ్స్టేషన్ నిర్మాణం కోసం పనులు జరుగుతున్నాయని తెలిపింది మండల వ్యాప్తంగా 44 గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేశామని 3000 రూపాయలు పెన్షన్ను 4000 రూపాయలు చేసామని అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామని ఇవే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు వేసవి సెలవులు అనంతరం బడులు ప్రారంభం కాగానే తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున అందరికీ వారి ఖాతాల్లో డబ్బులు జమయితాయని తెలియజేస్తూ రాబోవు రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ సంక్షేమం అభివృద్ధిని సమానంగా ఒక సిద్ధాంత రూపంలో తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది దొరకట్ట వైసిపి ఎంపీటీసీ బాలాజీ మాట్లాడుతూ దొడగట్ట గ్రామం పుట్టి 82 సంవత్సరాల కావస్తున్న ఇప్పటివరకు ఎవరు గ్రామాలకు పొరలకు వెళ్లే రహదారిని పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తర్వాత అనతి కాలంలోనే దొడగట్ట గ్రామం నుండి డి ఆర్ కొట్టాల వరకు కోటి 30 లక్షల రూపాయల నిధులకు మంత్రి సవిత పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశాడు అనంతరం ఎం జె బి స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి తురకల పట్నం గ్రామంలో చెరువు మరువ పారడంతో జల హారతి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు కాంట్రాక్టర్లు కార్యకర్తలు శ్రేయోభిలాషులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం అనంతపురం డివిజన్‌కు సంబంధించి జిల్లా స్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్‌సి, డిఎల్ఎన్‌సి సమావేశాన్ని జిల్లాకలెక్టర్ డాక్టర్‌వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ నిషేధిత జాబితాలో వున్న డాటెడ్ ల్యాండ్స్‌ను తొలగించేందుకు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం షెడ్యూల్ చేసుకుని జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి బుక్కరాయస ముద్రం, కళ్యాణదుర్గం మండలాలకు సంబంధించిన 6 కేసులకు సంబంధించి విచారించగా అందులో 5 కేసులను ఆమోదించడం జరుగగా 1 కేసును తిరస్కరించడం జరిగిందన్నారు. డాటెడ్ ల్యాండ్స్‌కు సంబంధించి బుక్కరాయస ముద్రం మండలానికి సంబంధించిన 2 కేసులకు సంబంధించి విచారించగా 2 కేసులను ఆమోదించడం జరిగిందన్నారు. అలాగే రాయదుర్గం మున్సిపాలిటీకి సంబంధించి డిఎల్ఎన్‌సి నిర్వహించి ఒక ఎకరా 43 లక్షలకు నిర్ణయించడం జరిగిందని తెలియచేశారు. ఈ సమావేశంలో జాయింట్‌కలెక్టర్‌శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటికలెక్టర్ తిప్పేనాయక్, ఆర్డీఒలు కేశవ నాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహశీల్దార్లు పుణ్యవతి, మహబూబ్‌బాష, భాస్కర్, నాగరాజు, కలెక్టరేట్ ఈ సెక్షన్ డిటి ప్రభంజన్‌రెడ్డి, రాయదుర్గం మున్సిపల్ కమీషనర్, తదితరులు పాల్గొన్నారు.

స్వార్థ ప్రయోజనాల కోసం, రాజకీయ ఉనికి కోసం భక్తుల మనోభావాలతో చెలగాటం ఆడొద్దు... విశ్వహిందూ పరిషత్

రాయదుర్గం, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

పట్టణంలో ప్రతిష్టిత చారిత్రాత్మక దేవాలయమైన శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి దేవాలయ విషయమై గత 15 రోజులుగా రకరకాల వదంతులు వ్యాప్తి చచేయడం జరిగిందని, కొంతమంది పనికట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని, మీ సొంత ప్రయోజనాల కోసం స్వార్థ ప్రయోజనాల కోసం మీ రాజకీయ ఉనికి కోసం భక్తుల మనోభావాలతో చలగాటం ఆడొద్దని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేట్టి సత్యనారాయణలు సూచించారు. శుక్రవారం పట్టణంలో వారు విలేఖర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేవాలయాల్లో విగ్రహాలు కదులుతున్నందున వాటికి దిగ్బంధనం పోసి సరి చేయడం తప్ప ఎటువంటి తప్పిదాలు జరగలేదని, దీనిపై ప్రజలు భక్తులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు తెలియజేశారు. అయితే విగ్రహాలను సరిచేసే కార్యక్రమం కొంతమంది ఆధ్వర్యంలో మాత్రమే జరిగినందువల్ల దీన్ని ఆసరగా చేసుకున్న కొంతమంది స్వార్థ పరులు దేవాలయ ప్రతిష్టను కూడా లెక్కచేకుండా హిందూ సంస్కృతి సాంప్రదాయాలను లెక్క చేయకుండా దుష్ప్రచారం చేయడమేనదని హిందూ బంధువులు ఇలాంటి దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని విశ్వహిందూ పరిషత్ కోరుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో ఆలయ ఈఓ మరియు ఆలయ కమిటి విస్తృతంగా ప్రజల భాగస్వామ్యంతో చేయాలని సూచించారు. గోరంత విషయాన్ని కొండంత చేసి చూపుతూ ఆలయంలో ఏదో జరిగిపోయిందని, ప్రజల్లో భయాందోళన సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడడం సరికాదని, దేవుడి విగ్రహాలు కూర్చొబెట్టిన రాతి ఫలకం(సోమసూత్రం) కదిలించకుండా నిధులు ఎలా తీస్తారని, ఇలాంటి అర్థం లేని అనాలోచిత ఆరోపణలు చేయడం తగదని హితువు ఫలికారు. ఇటీవల సదరు దేవాలయ కోనేరును కొంతమంది కబ్జాదారులు కబ్జాచేసే ప్రయత్నం చేస్తే ఏఒక్క రాజకీయ పార్టీ కూడా స్పందించలేదనే విషయాన్ని గుర్తు చేశారు. దేవాలయాల అబివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలపై హేళనగా మాట్లాడిన కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు ఇలాంటి చిన్న విషయాలను పెద్దదిగా చేసి ప్రజల్లో అసవర ఆందోళన పెంచవద్దని, భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని తెలియజేశారు. ఈ విషయంలో భక్తులు మరియు రాయదుర్గం ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కోశాధికారి మా మాదుగొండే మల్లికార్జున, బజరంగ్దళ్ సంయోజన్ తట్టే నాగేష్, సత్సంగ ప్రముఖ గటకారి సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు వగ్గా ఆంజినేయులు, వ్యవస్థా ప్రముఖ మహేష్, దొడగట్ట తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులమన్న భావన వీడి ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించండి

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి, ఏప్రిల్ 4 , ప్రభాతవార్త

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను అందిస్తున్న జిల్లా కలెక్టర్

మనసులో నుంచి దివ్యాంగులనే భావనను పక్కన పెట్టి ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని దివ్యాంగ విద్యార్థులకు కలెక్టర్ టీఎస్ చేతన్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి పథకం క్రింద జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా 17 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.38.50 లక్షలు విలువ గల రుణాలు , డిగ్రీ మరియు ఇతర వృత్తి విద్య కోర్సులు అభ్యసిస్తున్న 15 మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థి విద్యార్థినిలకు ల్యాప్ ట్యాప్ మరియు 13 మంది బధిరులకు టచ్ ఫోన్లను కలెక్టర్ చేతులు మీదుగా విభిన్న ప్రతిభావంతులకు మొత్తం నలభై ఏడు లక్షల విలువ గల రుణాలు మరియు ఉపకరణాలు అందజేశారు. ఒక్క ల్యాప్ టాప్ విలువ రూ.50 వేలు ఉంటుందని వీటిలో చూపు లేని వారు సైతం వినియోగించేలా సాఫ్ట్వేర్ రూపొందించి ఉందన్నారు. జాగ్రత్తగా వినియోగించుకుని చదువులలో అందరికంటే ముందంజలో నిలవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల, హిజ్ర మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వినోద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఉద్యోగులు, పెన్షనర్లలోకి తీసుకెళ్లండి

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతను సన్మానిస్తున్న తలారి వెంకటేష్

అనంతపురం సిటీ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లపట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ఆయా వర్గాలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి పెన్షనర్ల విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన తలారి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణతోకలిసి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని శుక్రవారం సన్మానించారు. పెన్షనర్ల విభాగంనగరాధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేసి బొకేను అందించి శాలువాతో సత్కరించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులు, పెన్షనర్లకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే వాటన్నింటినీ విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులు, పెన్షనర్లకు జరుగుతున్న అన్యాయాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

వైఫల్యం విజయానికి నాంది

- నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి సారించాలి

- జెఎన్‌టియు రిజిస్ట్రార్ కృష్ణయ్య

అనంతపురం సిటీ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రిజిస్ట్రార్ కృష్ణయ్య

వైఫల్యం అనేది విజయానికి నాంది లాంటిదని జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్ కృష్ణయ్య పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ కళాశాల ఆడిటోరియంలో రెండు రోజులపాటు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఐ టూకె 25 నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం సదస్సును శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెఎన్‌టియుఏ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహజంచిన కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం హెచ్ఓడి, ప్రోగ్రామ్ కన్వీనర్ రామశేఖర్‌రెడ్డి, కోఆర్డినేటర్ శ్రీధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల వినూత్న ఆలోచనలకు ఇంక్యుబేషన్ సెంటర్లు వేదికను కల్పిస్తాయన్నారు. అంతేకాకుండా సమాజంలో ఎదగడానికి అన్ని విధాలా ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి సింపోజియంలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించుకోవచ్చని సూచించారు. రానున్న కాలంలో ఎలక్ట్రికల్ వాహనాల పునరుత్పాదకమైన ఎనర్జీ విభాగాల్లో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్,హెచ్ఓడి రామశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. 2004లో మొదటిసారిగా ఈ పెస్ట్‌ని నిర్వహించామని, ప్రస్తుతం 19వ పెస్ట్‌ను జరుపుకుంటున్నామన్నారు. 19 ఏళ్ల పాటు పెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిదన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ నేటి ఆధునిక టెక్నాలజీకి వెన్నెముఖలాంటిదని రాబోయే రోజుల్లో విద్యుత్ వాహనాల కొనుగోలు పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇఇఇ విభాగంలో రూపొందించిన సావనీర్ సిడిలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, పలు విభాగాల హెచ్ఓడిలు విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య శాఖ లో ఉద్యోగాలు భర్తీ

అనంతపురం వైద్యం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

వైద్యఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం లో భాగంగా కాంట్రాక్ట్ ప్రాతి పదికన వివిధ ఉద్యోగాలకు భర్తీ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్దే ఈవి ఒకప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరంలో ఇచ్చిననోటిఫికేషన్ రద్దుచేసి ప్రస్తుతం నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగుల భర్తీ చేపడతామని ఆమెతెలిపారు ఇందులో క్లినికల్‌సైకాలజిస్ట్, ఆడియాలజీస్ట్, స్పీచ్ థెరపిస్ట్, ఆప్తో మెట్రిస్ట్, ఫార్మసిస్ట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ లాస్ట్ గ్రేడ్ సర్వీస్ క్లాస్4 ఉద్యోగాలు ఒక్కొక్కటి చొప్పున భర్తీ చేయడానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు.పూర్తి వివరాలకు జిల్లాఅధికారిక వెబ్సైట్ https://anantapuramu.ap.gov.in ను సందర్శించ గలరని, అలాగే దరఖాస్తుదారులు పై వెబ్సైట్ నందు దరఖాస్తు నమూనాను డౌన్లోడ్ చేసుకొని సంబంధిత అర్హత పత్రాలను జతపరుస్తూ ఈనెల 10వ తేదీ సాయంత్రం 5. 00 గంటల లోపు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో సమర్పించవలెనని తెలిపారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి -మంత్రి సవిత

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అభివృద్ధి ఒకవైపు, మరోవైపు సంక్షేమం సమపాళ్ళలో అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమిప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవిత అన్నారు. పెనుకొండ మండలం నాగులూరు గ్రామంలో పలు శుక్రవారంఅభివృద్ధి పనులను ప్రారంభించి, తదనంతరం సభలో ఆమె మాట్లాడారు ప్రజలు కలలకు ప్రతిరూపంగా, వారిఆశలు నేరవేర్చే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం అని ఆమె అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ వస్తున్నామని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న గ్రామీణ రహదారులను ఒక్కొక్కటిగా పూర్తిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట కోసం రాష్ట్రంలో అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాటకు కట్టుబడి ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రతి సారి టిడిపి హయాంలోనే ఫించన్ పెంచడం జరిగిందన్నారు. గతంలో ఎన్టీఆర్ మొదలుకొని ఇప్పుడు చంద్రబాబు నాయుడు వరకూ 200 నుండి 1000 నుండి 2000 వరకూ ఫించన్ ను పెంచిన ఘనత టిడిపికే దక్కుతుందని, 3 వేల నుండి 4వేలు పెంచడంతో పాటుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకూ 3 నెలలకు వెయ్యి వెయ్యి కలిపి 3 వేల రూపాయలు ఇచ్చి ఫించన్ పంపిణీలో చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేందేలా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని అన్నారు.త్వరలోనే పెనుకొండ ,రొద్దం పరిసర ప్రాంతాలలో మహిళలకు ఉపాధి కోసం గార్మెంట్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పరిశ్రమ స్థాపన కోసం స్థల పరిశీలన కూడా జరుగుతోందన్నారు . కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల పిఎమ్ సూర్యఘర్ రూఫ్ టాప్ యూనిట్లు లక్ష్యం

- త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల పీఎం సూర్యఘర్ రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయడం లక్ష్యం గా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాలు నందు నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఎస్సి,ఎస్టి లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం 60వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి నూరు శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు.వారి అవసరాలకు వినియోగించు కోగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అందిస్తే యూనిట్ కు 2రూ.ల 90 పైసలు వంతున చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్టి, ఎస్సిలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఈపథకం అమలుతో వారికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు.అదే బిసి వర్గాలకు అయితే 2కిలో వాట్ కు కేంద్రం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేల రూ.లను లబ్దిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది 5ఏళ్ళ కాలపరిమితితో తిరిగి చెల్లించ వచ్చని అన్నారు. అన్ని నియోజకవర్గాల విజన్ ప్రణాళికలు మీ విజన్ ప్రణాళిక లో భూగర్భజలాలు, వ్యవసాయం మరియు ఉద్యానవన వివరాల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు నియోజకవర్గ విజన్ ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి 5 మంది సభ్యులను మరియు జిల్లా స్థాయి 5 మంది సభ్యులను ఎంపిక చేయడానికి నియోజకవర్గ విజన్ ప్రణాళిక కమిటీ నెంబర్లగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు అన్ని విషయాలలో పరిజ్ఞానం ఉన్న వ్యక్తులను ఎంపిక చేయాలని కోరారు, ఆయా నియోజకవర్గాలలో తాగునీటి సమస్య నివారణకు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని,జిల్లా కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలు మరియు అన్ని సచివాలయాలలో వాట్సప్ పాలన పోస్టర్లు మరియు ఫ్లెక్సులు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు నీటి నాణ్యత తనిఖీని నిరంతరం పర్యవేక్షించాలని డిఎం అండ్ హెచ్ ఓ, ఆర్ డి ఓలను ఆదేశించారు, తాగునీటి పైపులైన్లు ఎక్కడ లీకేజీ కాకుండా ముందస్తుగా మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారుపారిశుధ్యం, నీటి కాలుష్యం మరియు పైపు లైన్లను తనిఖీ చేయాలని డిపిఓను ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంఅమలులో మినీగోకులంలో, ఫారంపాండ్స్, పశువులకు నీటి తొట్టెల నిర్మాణం పనులు చేపట్టాలి రోడ్డు కనెక్టివిటీ ఉండే ప్రాంతాలను గుర్తించి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పుట్టపర్తి సువర్ణ, ధర్మవరం మహేష్, పెనుగొండ ఆనంద్, కదిరి శర్మ, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డిపిఓ సమత, డిఎంహెచ్వో ఫైరోజ్ బేగం, డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఎస్పీడీసీఎల్ ఎస్సీ ఈ సురేంద్రనాథ్, సిపిఓ విజయ్ కుమార్, నెడ్ కాప్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణకు రెవెన్యూ అధికారులు నోటీసులు

- కోట్లు విలువ చేసే అసైన్డ్ భూముల ఆక్రమాలపై చర్యలకు రంగం సిద్ధం

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

బిజెపి నేత ముదిగుబ్బ ఎంపిపి గొడ్డు మర్రి ఆదినారాయణ యాదవ్ అనంతపురం రూరల్ పరిధిలో అసైన్డ్ భూమిని అక్రమంగా ఆక్రమించి భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించి అందుకు సంబంధించి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఎంపిపి ఆదినారాయణ యాదవ్‌తోపాటు ఆయన బినామీలు శివశంకర్‌రెడ్డితో సహా పలువురికి నోటీసులు జారీ చేసినట్లు తెలియవచ్చింది. అనంతపురం రూరల్ మండల పరిధిలో ఉన్న ఇటుకలపల్లి పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ 248-1సి1, 248-1సి2లో ప్రభుత్వ భూమి 9.47 ఎకరాలు ఉంది. ఈ భూమి ఇటుకలపల్లి గ్రామానికి చెందిన ప్రజలు స్మశాన వాటిక, ఇతర గ్రామ అవసరాల కోసం వినియోగిస్తున్నారని, పశువుల తాగునీటి కోసం రెండు బోర్లు కూడా వేసినట్లు తెలిసింది. ఈ భూమినిపై విచారణ చేసి కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేంద్రకుమార్, ఇతర నాయకులు టి.రామాంజినేయులు, పోతులయ్య, గత నెల 24వ తేదిన ఆర్డిఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ అక్రమాలపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టడం, నోటీసులు జారీ చేయడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తోందని విలువైన ప్రభుత్వ భూమి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలకు కేటాయించాలని కోరినట్లు సిపిఎం నాయకులు తెలియజేశారు.

క్షేత్రస్థాయి సహాయకులకు ఇమిర్చా ఓరియంటేషన్ వర్క్‌షాప్

పెనుకొండ ఏప్రిల్ 4 ప్రభాతవార్త

కిట్లు ను క్షేత్రస్థాయి వర్కర్లకు అందజేస్తున్న జిల్లా ఉద్యానవన అధికారి చంద్రశేఖర్

డిజిటల్ గ్రీన్ ట్రస్ట్, ఉద్యాన శాఖ సహకారంతో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ,విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ అగ్ర